Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

ఆదివారం, 06 అక్టోబర్ 2024

పేజీలు: 05

## డీఎస్సీ ర్యాంకర్లను సన్మానించిన ఎమ్మెల్యే.

బీర్కూర్, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్



తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల విడుదలైన ఉపాధ్యాయ ఫలితాలలో బీర్కూర్ మండలానికి చెందిన పలువురు యువకులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన యువకులను శనివారం తెలంగాణ తిరుమల తిరుపతి బీర్కూర్ దేవస్థానంలో వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతరావు మరియు తెలంగాణ రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు అభినందించి శాలువాతో సత్కరించారు. రాష్ట్ర మరియు జిల్లాస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన మాసిని నగేష్, తేప్పల శ్రీకాంత్ అను యువకులను అభినందించి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, శశికాంత్ , దుంపల రాజు, మన్నాన్, కొరిమే రఘు తదితరులు ఉన్నారు.

## ప్లాంటేషన్ లో పెట్టిన ప్రతి మొక్కను కాపాడాలి

### లింగంపేట్ ఎంపీడీవో నరేష్

లింగంపేట్, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్



ప్లాంటేషన్ లో పెట్టిన ప్రతి మొక్కను కాపాడాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ క్షేత్ర సహాయలకు సూచించారు.ఆయన శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ పనులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈనెల 14, 15 తేదీలలో సోషలాడిట్ ఉన్నందున ఈ సంవత్సరం చేసిన పనుల రికార్డుల ఫైల్ సెట్టింగ్ చేసుకోవాలన్నారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి ఉపాధి పనులు గుర్తించాలని తెలిపారు. లింగంపేట మండల కేంద్రంలోని రామాలయ ప్రాంతంలో ఉన్న పురాతన బావిని ఉపాధి హామీ పథకం కింద మరమ్మతులు చేయడం కోసం మండల క్షేత్ర సహాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు, సిబ్బంది పోస్ట్ ల్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ పెద్ది రాజు, గణేష్, సంతోష్, వినోద్, వివిధ గ్రామాలకు ఉపాధి హామీ క్షేత్ర సహాయకులున్నారు.





# ఆన్‌లైన్ బెట్టింగ్‌తో కుటుంబం ఆత్మహత్య.

- ఒకే ఇంట్లో ముగ్గురు ఆత్మహత్య .
- ఎడపల్లి మండలం వడ్డేపల్లిలో విషాద ఛాయలు..

ఎడపల్లి, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్

ఎడపల్లి మండములోని వడ్డేపల్లి గ్రామంలో ఆన్లైన్ బెట్టింగుతో అప్పులు ఎక్కువై సుమారు 18 లక్షల అప్పులతో మోయలేని భారంతో నలుగురిలో తిరగలేక శుక్రవారం రాత్రి ముగ్గురు కుటుంబ సభ్యులు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో చోటుచేసుకున్నది. పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వడ్డేపల్లి గ్రామానికి చెందిన రంగనేని సురేష్, భార్య హేమలత, కుమారుడు హరీష్ గత 20 సంవత్సరాల నుండి వ్యవసాయంతో పాటు, కిరాణా షాప్ నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో కుమారుడు హరీష్ ఆన్లైన్ బెట్టింగ్ తో పాటు అప్పులు చేయడంతో, ఎక్కువ మోతాదుల అప్పులు కావడంతో తల్లిదండ్రులు గతంలో 0.20 గుంటల భూమిని అమ్మి, గతంలో అప్పులను చెల్లించారు. అయినా కుమారుడు తీరుమారక అప్పులు ఆన్లైన్ బెట్టింగ్ తో సుమారు 18 లక్షలు అప్పులు కావడంతో అప్పుల వారు, ఆన్లైన్ వారి ఒత్తిడి కావడంతో నలుగురిలో తిరగలేక మనస్తాపం చెంది శుక్రవారం అర్ధరాత్రి ముగ్గురు వారి ఇంట్లో చీరల సహాయంతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. శనివారం ఉదయం పక్కన ఉన్న పొరుగువారు లేవకపోవడంతో డోర్ ను కొట్టిన తియకపోవడంతో ఇంటి వెనకల ఉన్న కిటికీ గుండా చూడడంతో ముగ్గురు ఉరివేసుకొని ఉండటం గమనించి ఎడపల్లి పోలీసులకు సమాచారం అందించగా, ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి ఘటన స్థలం చేరుకొని, ఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించి మృతదేహాలకు పోస్టు మార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కుటుంబంలో ముగ్గురికి ముగ్గురు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం పట్ల వడ్డపల్లి గ్రామంలో తీవ్ర విషాదాలు చోటు చేసుకొన్నాయి.



# ఎన్నో ఏళ్ల కల నెరవేరిన వేళ....

- రూ " 50.90 లక్షలతో బ్రిడ్జీ మంజూరు.
- లింగంపల్లి కలాన్ వాసుల కల నెరవేరింది.
- పోచారం ప్రధాన కాల్వ పై బ్రిడ్జీ నిర్మాణం పూర్తి.
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు.

నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్

నాగిరెడ్డిపేట్ మండలంలోని లింగంపల్లి కలాన్ గ్రామం వద్ద పోచారం ప్రధాన కాల్వపై చేపట్టిన బ్రిడ్జీ నిర్మాణం పనులు పూర్తి కావడంలో ఎన్నో ఏళ్ల గ్రామస్థుల కల నెరవేరింది. లింగంపల్లి కలాన్ గ్రామస్తుల పంట పొలాలు గ్రామం ప్రక్కన నుంచి ప్రవహించే పోచారం ప్రధాన కాల్వ అవతలి వైపుకు ఉండడంతో నిత్యం గ్రామ రైతులు, గ్రామస్తులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు ప్రధాన కాలువ దాటి వెళ్లాల్సి ఉండేది. లేదా బంజరా తండా నుంచి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ప్రతి వర్షాకాలంలో పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల జరగడంతో గ్రామానికి చెందిన చాలా మంది రైతులు ప్రతిరోజు ప్రధాన కాలువలో నీటిలో ఈదుకుంటూ అవతలి ఒడ్డుకు చేరేవారు. తిరిగి సాయంత్రం ప్రధాన కాలువ నుంచి ఈదుకుంటూ ఇండ్లకు చేరేవారు. ప్రధాన కాలువ నుంచి ఈదుకుంటూ అవతలు ఓడ్డుకు వెళ్లే క్రమంలో గతంలో గ్రామానికి చెందిన ఇద్దరు ముగ్గురు రైతులు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మృతి చెందిన సంఘటనలు సైతం జరిగాయి. దీంతో గ్రామం పక్కన ఉన్న పోచారం ప్రధాన కాల్వ పైన బ్రిడ్జీ నిర్మించాలని గత ఎన్నో సంవత్సరాలుగా లింగంపల్లి కలాన్ వాసులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేలకు, ప్రజా ప్రతినిధులకు,అధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే ఎన్నికల అప్పుడు గ్రామానికి వచ్చే

# ఎన్నో ఏళ్ల కల నెరవేరిన వేళ....

( మొదటి పేజీ తరువాయి )

ప్రజా ప్రతినిధులు ప్రాధాన కాల్వ పైన బ్రిడ్జీ నిర్మిస్తామని గ్రామస్తులకు హామీలిచ్చేవారు. గెలిచాక బ్రిడ్జి నిర్మాణం గురించి పట్టించుకునేవారుకాదు.అయితే గత ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ బ్రిడ్జీ నిర్మాణానికి కృషి చేశారు. దీంతో గత బీఆర్ ఎస్ ప్రభుత్వం 50 లక్షల 90 వేల రూపాయల వ్యయంతో లింగంపల్లి కలాన్ వద్ద పోచారం ప్రధాన కాల్వ పైన బ్రిడ్జీని మంజూరు చేసింది. 28 మే 2023 న ఈ బ్రిడ్జి నిర్మాణానికి అప్పటి మాజీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు శంకుస్థాపన చేశారు. దీంతో సంబంధిత కాంట్రాక్టర్ బ్రిడ్జీ నిర్మాణం పనులను వెంటనే చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణం పనులను దిమ్మెల వరకు జరిగి పనులను కొంతకాలం నిలిచిపోగా, కంట్రాక్టర్ తిరిగి పనులను పున:ప్రారంభించారు. దిమ్మెల వరకు బ్రిడ్జీ నిర్మాణం పనులు జరగ్గా, స్లాబ్ పనులు, బ్రిడ్జీ కి ఇరువైపుల సైడ్ వాల్ నిర్మాణం తదితర పనులు మిగిలి ఉ ఒడటంతో కంట్రాక్టర్ బ్రిడ్జీ నిర్మాణం పనులను చేపట్టి వేగవంతంగా పనులు జరిపి బ్రిడ్జీ నిర్మాణం పనులు పూర్తి చేశారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తయ్యాయి. బ్రిడ్జీ నిర్మాణం పుర్తి కావడంతో ఎన్నో ఏళ్ల తమ కల నెరవేరిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### గ్రామానికి ఎంతో మేలైంది.



**కోనేరుగారి కుమార్, తాజా మాజీ సర్పంచ్ (లింగంపల్లి కలాన్ )**

పోచారం ప్రధాన కాల్వ పై బ్రిడ్జీ నిర్మాణం తో గ్రామానికి ఎంతో మేలైంది. ఎన్నో ఏళ్లుగా బ్రీడ్జీ నిర్మాణం కోసం ప్రయత్నించాం. బ్రిడ్జీ మంజూరై ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణం పూర్తవడంతో గ్రామస్తులందరికి చాలా ఉపయోగం కలిగింది.గ్రామ ప్రధాన సమస్య తీరింది.

### గ్రామస్తులందరి కోరిక నెరవేరింది.



**పెద్దన్నగారి గోపాల్, రైతు ( లింగంపల్లి కలాన్ )**

పోచారం కాల్వ పై బ్రిడ్జీ లేక చాలా ఇబ్బందులు పడ్డాం. కాల్వ దాటాలంటేనే భయంగా ఉండేది.కాల్వపై బ్రిడ్జి కట్టడంతో చాలా సంతోషంగా ఉంది. గ్రామస్తులందరి చాలా ఏళ్ల సమస్య పరిష్కారమైంది.

## బాన్సువాడలో పలు కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.





శ్రీ సాయి కిరణ్ కళాశాల ఆధ్వర్యంలో...



శ్రీ రేణుక ఒకేషనల్ కళాశాల ఆధ్వర్యంలో....



సాయికీర్తి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్** : కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని శ్రీ రేణుక ఒకేషనల్ కళాశాల, శ్రీ సాయి కిరణ్ ఒకేషనల్ జూనియర్ కళాశాల మరియు సాయి కీర్తి జూనియర్ కళాశాలల్లో శనివారం ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. నేటి నుండి దసరా సెలవుల సందర్భంగా బతుకమ్మ పండగని నిర్వహించమని తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఆయా వివిధ కళాశాల విద్యార్థులు వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మను సర్వాంగ సుందరంగా అలంకరించి గౌరమ్మకు ప్రత్యేక కన్నుల పండుగగా నిర్వహించి, విద్యార్థులు డీజే చప్పుళ్లతో, కోలలతో ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మలను స్థానిక మినీ ట్యాంక్ బండ్‌గా పేరొందిన కల్కి చెరువులో నిమజ్జనం చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిచే సంబరాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కళాశాల ప్రిన్సిపల్ లు మాట్లాడుతూ., బతుకమ్మ వేడుకలు విద్యార్థులలో సమైక్యత, పరస్పర సహకారం, మానసిక వికాసాన్ని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బరువు తక్కువగా ఉన్న పిల్లలకు న్యూట్రిషన్ చేసిన డాక్టర్.

**రాజంపేట, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 05** :



రాజంపేట మండలంలోని ఆరెపల్లి గ్రామం తలమడ్ల సబ్ సెంటర్‌లో పోషకాహార లోపం ఉన్న పిల్లలను చెకప్ నిర్వహించారు. డాక్టర్ విజయ మహాలక్ష్మి, పీహెచ్‌సీ రాజంపేట్ బరువు తక్కువగా ఉన్న పిల్లలకు న్యూట్రిషన్ సంబంధిత సలహాలు తల్లులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు డాక్టర్ సంగీత (ఎంఎల్ ఎచ్‌పి), సూపర్వైజర్, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేపల పెంపకంపై రైతులకు అవగాహన

**గాంధారి, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్**

చేపల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం గాంధారి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐకేపీ ఆధ్వర్యంలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా డీపీఎం రమేష్ బాబు పాల్గొని రైతులకు, లబ్ధిదారులకు చేపల పెంపకం ద్వారా లాభాలను వివరించారు. తమ స్వంత పంట పొలాలలో చేపల పెంపకం చేపట్టి ఎంతో లాభాలు గడిస్తున్నారని తెలిపారు. చేపల పెంపకం యూనిట్ పొందాలను కున్నవారికి ప్రభుత్వం 30 శాతం రాయితీ ఇస్తుందని అన్నారు. చేపల పెంపకం చేయాలనుకున్నవారు ఆయా గ్రామాల గ్రామ సమైక్య ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రవి కాంత్, ఎంపీడీఓ రాజేశ్వర్, ఏపీఎం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారతి ఫౌండేషన్ ఆధ్వర్యలో వైకుంఠ రథం విరాళం

**బిక్కనూర్, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్**



పట్టణానికి చెందిన న్యాయవాది లింగాల రాజబాబు గౌడ్ తన నానమ్మ తాతయ్య స్వర్గీయ గాలమ్మ - శివరాజ గౌడ్ ల జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీకి వైకుంఠ రథం పట్టణ ప్రజల సౌకర్యార్థం సొంత ఖర్చుతో చేయించి శనివారం విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రజల అంతిమ సంస్కారం కోసం వైకుంఠ రథాన్ని అందించడం అభినందనీయమన్నారు. అనంతరం అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ భారతి ఫౌండేషన్ ఏర్పాటు చేసి న్యాయవాది రాజబాబు గౌడ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు అందె దయాకర్ రెడ్డి, సుబ్బారావు, చాకలి సిద్దరాములు,తాటికొండ అశోక్, ఉప్పల బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కవి వైద్య శేషారావు దంపతులకు ప్రశంసా పత్రాలతో పాటు సన్మానం....

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 05**









కవి ఉమా వైద్య శేషారావు దంపతులకు ఇరువురికి ప్రశంసలుతో పాటు సన్మన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల కు చెందిన రాజనీతి శాస్త్ర లెక్చరర్ ఉమాశేషారావు వైద్య కు దేవి నవరాత్రులు పురస్కరించుకుని మహతీ కవి సంగమం కరీంనగర్ వారు నిర్వహించిన శైలి పుత్రి, బ్రహ్మ చారిణి అవాతరంపై ఉత్తమ కవితలు రాసినందులకు ఆ సంస్థ ఆది గొప్పుల సదయ్య, నిర్వాహక బృందం ముక్కా సత్యనారాయణ, కోమరిగిరి శైలజ కవిని అభినందిస్తూ అంతర్జాలం ద్వారా ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు లింగాపూర్ గ్రామానికి చెందిన వైద్య ఉమా శేషారావు లెక్చరర్ అంగన్వాడీ టీచర్ ఉమారాణి వైద్య కళా రత్న పొట్లూరి హరికృష్ణ జానపద కళల తొలి అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ నేతృత్వం లో మహాత్మా గాంధీ కవిత్రోత్సవం లో పాల్గొని ఉత్తమ కవితలు రాసినందుకు గాను ఆర్ట్స్ ఫౌండేషన్ తరపున ఈ ప్రశంస పత్రాలను వారికి సన్మానం చేసి అభినందించారు. అనంతరం ఘనంగా సన్మానించారు.

# వారసుల ఉద్యోగాల కోసం ఉద్యమం.. ఆర్డీవో ఎమ్మార్వోలకు వినతి పత్రాల పర్వం..

## ♦ 2500 కుటుంబాల్లో వెలుగు నింపాలని వేడుకోలు..

## ♦ దయనీయ స్థితిలో పూర్వ వీఆర్ఏలు.





**ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు3 సూర్య మేజర్ న్యూస్.**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల పూర్వ వీఆర్ఏలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 81 జీవో ప్రకారం పూర్వ వీఆర్ఏలు రెండు వర్గాలుగా విడిపోయారు. 55 టు 61 సంవత్సరాల లోపు వీఆర్ఏలు, 61 సంవత్సరాల పై బడిన వీఆర్ఏలుగా విభజించారు. దీంతో 55 నుండి 61 సంవత్సరాల వయసు కలిగిన వీఆర్ఏలు ఎలాంటి ఆర్థిక ప్రయోజనం పొందకుండానే రిటైర్మెంట్ అవుతున్నారు. గత ప్రభుత్వం చేసిన అనాలోచిత తప్పిదం వల్ల సుమారు 2500 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. దిక్కు తోచని స్థితిలో పూట గడువని వీఆర్ ఏలు, వారి కుటుంబ సభ్యులు వారసత్వ ఉద్యోగాల కోసం నానాయాతన పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై గంపెడు ఆశలు పెట్టుకొని పట్టు విడువని విక్రమార్కుల్లా ప్రయాస పడుతున్నారు. సుమారు 6 నెలలుగా తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. ముందుగా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులను కలుస్తూ వినతి పత్రాలను అందజేశారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో పాటు రాష్ట్ర మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లతో పాటు బిజెపి, సిపిఎం పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలిసి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. అనంతరం సీసీఎల్ ఉన్నత స్థాయి అధికారులను, ట్రెస్సా నాయకులను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ బ్రతిమాలుతున్నారు. ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ భద్రత కరువై, ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించే దిశగా మార్గం చూపాలని వేడుకుంటున్నారు. అనాదికాలం నుండి గ్రామాల్లో పట్టుకొమ్మలుగా నిలిచి ప్రతి సమాచారాన్ని అధికారులకు చేరవేస్తూ ఉండేవారు. పల్లెల్లో గ్రామాల్లో పట్టణాల్లో సైతం మంచి చెడుల విషయమై ప్రతినిత్యం సమాచార సేకరణలో నిమగ్నమై అటు అధికారులకు ఇటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన వైనం పూర్వ వీఆర్ఏలది. అయితే రాష్ట్రంలోని ప్రతి ఒక్క వర్గాల అవసరాలను తీర్చే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని దళిత కుటుంబాలలో వెలుగు నింపాలని కోరుకుంటున్నారు. ఏదేమైన ప్పటికీ పూర్వ వీఆర్ఏల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని మనసారా ఆశిద్దాం.

**ఆర్డీవో ఎమ్మార్వో లకు వినతి పత్రాల పర్వం....**

గత ప్రభుత్వం చేసిన అనాలోచిత నిర్ణయం వల్ల అమాయకులైన వీఆర్ఏలు పలు రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని రాష్ట్రవ్యాప్తంగా పూర్వ వీఆర్ఏలు వినతి పత్రాలు అందజేస్తున్నారు. వీఆర్ఏ వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతి పత్రంలో పేర్కొంటున్నారు. ప్రభుత్వాన్ని కదిలించే దిశగా అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లాలని వేడుకుంటున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాలలో రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారులు, మండల రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్నారు. 55 నుండి 61 సంవత్సరాల వయస్సు లోపు వీఆర్ఏ వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మెమోరండాలను సమర్పిస్తున్నారు. అంతేకాకుండా 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు సైతం వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని వినతుల్లో పేర్కొంటున్నారు.

# పారిశ్రామిక, విద్యా, వైద్య రంగాల అభివృద్ధి....

### - భవిష్యత్ తరాల కోసం హైడ్రా, మూసి ప్రక్షాళన - నిజామాబాద్ లో కూడా నిడ్రా, అక్రమాలు తొలగింపు

### - మీడియాతో చిట్ చాట్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్** : నిజామాబాద్ జిల్లాను సమగ్ర అభివృద్ధి చేయడంలో టిపిసిసి అధ్యక్షునిగా తన వంతు పథకం ప్రకారం పని చేస్తానని బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో విద్యా, వైద్య రంగానికి ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్టు వెల్లడించారు. శనివారం ప్రైవేట్ హోటల్లో మీతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయన ప్రస్తావిం చారు. జిల్లాలో మరో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం జరుగుతుందని, 2025 నాటికి సీఎంసి మెడికల్ కళాశాల ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో మహిళా డిగ్రీ, జూనియర్ కాలేజీతో పాటు ఇంజనీరింగ్ కాలేజీ లను ఏర్పాటు చేస్తున్నట్టు మహేష్ పేర్కొన్నారు. పారిశ్రామికంగా జిల్లాను అభివృద్ధి చేస్తామని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం నిజాం షుగర్ ఫ్యాక్టరీ విషయమై అధ్యయనం జరుగుతుందని, ఫ్యాక్టరీని తెరిపించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు మాట తప్పారని పిసిసి చీఫ్ ఆరోపించారు. పదేళ్లలో బీఅరెస్ రుణమాఫీకి ఇచ్చిన సొమ్మెంత, కాంగ్రెస్ 9 మాసాల్లో ఇచ్చిన సొమ్మెంతో హరీష్ చెప్పాలని సవాలు విసిరారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించినట్లుగా 9నెలల్లోనే 18వేల కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని, చర్చకు మేం సిద్దమే హరీష్ సిద్దమా ప్రశ్నించారు. వేల కోట్లు అదనపు ఆదాయం కలిగిన తెలంగాణ కెసిఆర్ పాలనలో ఏడున్నర లక్షలపైగా అప్పుతో బీఅరెస్ మాకు రాష్ట్రాన్ని అప్పగించిందని మహేష్ పేర్కొన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 1500 చెరువులను బీఅరెస్ నేతలు కబళించారని ఆరోపించారు. హైదరాబాదులో హైడ్రా కొనసాగుతుందని అదేవిధంగా మూసీ ప్రక్షాళన జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. రెండు కార్యక్రమాలు భావితరాలకు అత్యవసరమని లేకుంటే వయనాడ్ లాగా హైదరాబాదు పరిస్థితి మారుతుందని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన కూడా జరుగుతుందని, ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. నిజామాబాదుకూ హైడ్రా తరహా వ్యవస్థ ఏర్పాటు జరుగుతుందని, ఎన్ని ఒత్తిడిలు వచ్చినా అక్రమ కూల్చివేతల ఆగదని పేర్కొన్నారు. మూసీ సుందరీకరణ ప్రారంభానికి ముందే అవినీతి జరుగుతుందంటూ బీఅరెస్ విమర్శలు అవివేకంగా పేర్కొన్నారు. ఇప్పుడు జరుగుతుంది మూసీ ప్రక్షాళన మాత్రమే అయనన్నారు. జిల్లాలో విద్యా వైద్యం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు అన్నారు. నామినేటెడ్ పదవుల పందేరం జరుగుతుందని, పార్టీ కోసం కష్టపడ్డ వారికి అవకాశం లభిస్తుందని మహేష్ వెల్లడించారు. రాష్ట్ర మంత్రివర్గంలో జిల్లాకు ఖచ్చితంగా ప్రాతినిధ్యం ఉంటుందని ఆయన వెల్లడించారు. నిజామాబాదు స్మార్ట్ సిటీ జాబితాలో ఉండాల్సిందేనని సాంకేతిక అంశాలు అన్నీ అనుకూలంగా ఉన్నా జాబితాలో రాలేదన్నారు. కొందరి అసమర్థత వల్ల జాబితాలో రాలేదని విమర్శించారు. స్మార్ట్ సిటీ జాబితాలో వచ్చేలా ప్రయత్నం చేస్తానని హామీనిచ్చారు. రాబోయే స్థానిక సమస్యలు ఎన్నికల్లో ఏ పార్టీతోని పొత్తు ఇప్పుడే చెప్పలేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం నెరవేస్తుందని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడుకు గంగాధర్, డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర అధ్యక్షులు కేశ వేణు తదితరులు పాల్గొన్నారు.

# అదృష్యమైన వ్యక్తి ...

## పోచారం కాల్వలో మృతుడై తేలాడు.

### - వారం రోజుల తరువాత మృతదేహం లభ్యం.

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్, 05,సూర్య క్రైమ్ న్యూస్.**

పోచారం ప్రాజెక్ట్ కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన తాండూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఏఎస్ఐ ఉమేష్ తెలిపిన వివరాల ప్రకారం, మండలం లోని తాండూర్ గ్రామానికి చెందిన పల్లె పద్మారావు ( 47 ) గత నెల సెప్టెంబర్ 27 న భార్య నీలమ్మ తన భర్త పద్మారావు కనిపించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. కాగా శనివారం తాండూర్ గ్రామ శివారులో పోచారం ప్రాజెక్టు కాలువ బ్రిడ్జి వద్ద మెట్ల దగ్గర పద్మారావు చెప్పులు కనిపించడంతో నీటిలో ఉన్న మృతదేహం పల్లె పద్మారావు దేనని కుటుంబ సభ్యులు గుర్తించారన్నారు. మృతుని భార్య నీలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కున్నట్లు ఎస్సై ఉమేష్ తెలిపారు.



# లింగంపేటలో జోరుగా బిజేపి సభ్యత్వ నమోదు

**లింగంపేట్, అక్టోబర్ 05 సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండల కేంద్రంలోని జిఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా అధ్యక్షురాలు అరుణతార ఆధ్వర్యంలో చేపట్టారు. మాజీ జహీరాబాద్ పార్లమెంట్ మెంబర్ బీబీ పాటిల్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ సభ్యత్వం చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకురాలు సుజాత,జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ పెద్ది సంగీత, లింగంపేట్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మాసుల శ్రీనివాస్, బిజెపి జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్** : శనివారం ఎల్లారెడ్డి పురపాలక చైర్మన్ పద్మ శ్రీకాంత్ కౌన్సిలర్లతో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ ను హైదరాబాద్లోని ఆయన నివాస గృహం కు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ., మున్సిపల్ చైర్మన్ ఎన్నికలలో కీలకపాత్ర వహించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పూల బొకే ను అందించి తమకు పూర్తిస్థాయిలో సహకరించిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని తమ పదవీకాలంలో పూర్తి స్థాయిలో, ప్రజా సమస్యల కోసం నిరంతరం తాపత్రయ పడతామనీ ఈ సందర్భంగా ఆయనకు హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డి లో నిలిచి పోయిన అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను వివరిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా కోరారు మున్సిపల్ లో నిధుల కొరత వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని



తాత్కాలికంగా నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు అందుకు స్పందించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ., ఎల్లారెడ్డి పట్టణ అభివృద్ధికి తాను నిరంతరం పాటు పడతానని హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డి లోని సమస్యల పట్ల తనకు పూర్తి అవగాహన ఉందని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న బస్టాండ్ నిర్మాణాన్ని తిరిగి పున ప్రారంభించారని త్వరలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా బస్టాండ్ ప్రారంభోత్సవం చేపిస్తానని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కూడా నిలిచిపోయిందని వీటికి నిధులు కేటాయించడం జరిగిందని వాటి పనులు కూడా త్వరలో ప్రారంభం అవుతాయని చెప్పారు పేద ప్రజల కోసం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లో అసంపూర్ణంగా ఉన్న పనులను గత నెల రోజులుగా పర్యవేక్షణ చేస్తూ పనులను పూర్తి చేస్తున్నామని చెప్పారు. సీసీ రోడ్లు, మురికి కాలువలు నిర్మాణం లకు నిధులు కేటాయించడం జరిగిందని వాటితో పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని చెప్పారు దసరా పండుగ సందర్భంగా పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఎటువంటి వివాదాలు లేకుండా సామరస్యంగా వాటిని కేటాయించడం జరుగుతుందని ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు నునుగొండ శ్రీనివాస్, విద్యాసాగర్, తిరుపతి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత విగ్రహానికి భారీ ఎత్తున సెట్టింగ్

### ♦ 12 లక్షల వ్యయంతో భారీ సెట్టింగ్

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 05**





కామారెడ్డి జిల్లాలోని బీబీపేట మండలంలో జనగామ గ్రామంలో భారీ ఎత్తున సెట్టింగ్ ఏర్పాటు చేసినట్లు మండపం నిర్వాహకులు మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్ తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి సహకారంతో ఈ సెట్టింగ్ ను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. మండప నిర్వాహకులు మండప నిర్వహకులు రోజు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ఛ ప్రసాదాలు ప్రజలకు వితరణ చేయడం జరుగుతుంది అంతేకాకుండా రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. శుక్రవారం రోజున కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అంతేకాకుండా వివిధ నృత్య కళాకారులతో ఆటపాటలతో డీజే సౌండ్ తో మండపంలో దేవాలయ సందడి నెలకొంది. నిర్వాహకులు పెద్ద ఎత్తున ప్రసాదాల వితరణతో ప్రజలను ఆకట్టుకుంటున్నారు కార్యక్రమంలో తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి సహకారంతో నిర్వాహకులు కప్పేర రవీందర్, రెడ్డి, మట్ట శ్రీనివాస్, నారాయణ రెడ్డి, లక్ష్మీనారాయణ, రామచంద్రం, శేఖర్,బాబు రెడ్డి, సంతోష్ రెడ్డి, ఏళ్ల హనుమంత్ రెడ్డి, అక్కడ ఉండి పాటలను పర్యవేక్షిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల వారు అమ్మవారి దర్శనానికి వందలాదిగా తరలివస్తూ దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు తీసుకొని భారీ సెట్టింగ్ను తిలకించి ఆనంద ఉత్సవాల మధ్య తిరిగి ఇంత పెద్ద సెట్టింగ్ జిల్లాలోని తప్రదమమని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కందగట్ల రామచందర్.

**ఎడపల్లి, అక్టోబర్ 5, సూర్య మేజర్ న్యూస్** : ఎడపల్లి మండలంలోని అంబం గ్రామానికి చెందిన ధర్మారం ప్రియాంక అనే యువతి హైదరాబాద్ లో గత మూడు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకుని మండల బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) ప్రియాంక కుటుంబ సభ్యులకు ఖర్చుల కోసం రూ 5000/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు ద్యాకం సాయిరెడ్డి, ప్రసాద్, అంబం కంకెళ్ళి సంతోష్, గైని సాయిలు, గైని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రైతు మహాసభలో పాల్గొన్న గాంధారి నాయకులు

**గాంధారి, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్**

వరంగల్ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలనీ శనివారం కామారెడ్డిలో తలపెట్టిన మహాసభలో గాంధారి రైతు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధారి మండలంలోని వివిధ గ్రామాల నుండి ఎక్కువ సంఖ్యలో రైతులు తరలివెళ్లారు. ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలలో వందల సంఖ్యలో వెళ్లి సభలో పాల్గొన్నారు. రైతు నాయకులు మాట్లాడుతూ షరతులు లేకుండా ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ చేయాలనీ, రైతు సహాయం కింద ఎకరానికి 15 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రతి పంటకు 500 బోనస్ తో కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ మహాసభకు తరలివెల్లిన వారిలో శంకర్ రావు, రావు సాహెబ్ రావు, పరశురాం నాయక్, ప్రేమ నాయక్ తదితరులు ఉన్నారు.



## తెలంగాణ తిరుమలను దర్శించుకున్న శాసనసభ్యులు.

**బీర్కూర్, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్**

బీర్కూరు మండలంలో వెలిసినటువంటి తెలంగాణ తిరుమల దేవస్థానాన్ని శనివారం వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మరియు జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు సందర్శించారు. మొదటిసారిగా జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతరావు ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలయ ములో జరిగే అభివృద్ధి గురించి ఆలయ ధర్మ కర్త పోచారం శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అట్టహాసంగా మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**బిక్కనూర్, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్** : మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం శనివారం మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో అట్టహాసంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా పాత రాజు, వైస్ చైర్మన్ గా స్వామి తో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కార్, ప్రముఖ పారిశ్రామికవేత్త తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కష్టకాలంలో కూడా పార్టీలు మారని వారిని గుర్తించి వారికి అవకాశాలు కల్పించడం జరిగిందని, యువకుడైన పాత రాజును గతంలో బిఅర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ప్రజా సమస్యలు తీరుస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశాడని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తగిన రీతిలో గౌరవం లభిస్తుందన్నారు. మార్కెట్ పరిధిలోని దోమకొండ,బిబిపేట, రాజంపేట, బిక్కనూర్ మండలాల పార్టీ నాయకులకు డైరెక్టర్లుగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. నూతన మార్కెట్ పాలకవర్గ సభ్యులు రైతుల కోసం కృషి చేయాలని, ప్రభుత్వం నుండి మార్కెట్ కమిటీకి నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, సీనియర్ నాయకులు ఎడ్ల రాజిరెడ్డి, సుతారి రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సెక్రటరీ చేపూరి రాజు, నాలుగు మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి.

## ఉత్సవాలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ సింధు శర్మ

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 05



స్వాతంత్ర్య సమర యోధుడు, కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపీఎస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ., తెలంగాణ రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమాల్లో ఎంతో ముఖ్యపాత్ర పోషించారని, వివిధ హోదాలలో ప్రజలకు సరియగు పాలన అందించినారని, కార్మికుల హక్కుల కోసం ఆయన కృష చేసినారని అన్నారు. నేటి తరాలకు ఆయన జీవితం స్ఫూర్తిగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, ఏఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి మదన్లాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్ధార్థ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గల సిద్ధార్థ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కళాశాల విద్యార్థినిలు తీరొక్క పువ్వులను సేకరించి బతుకమ్మలను తయారు చేసి ఆట పాటలతో సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ., తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. బతుకమ్మ పండుగల యొక్క విశిష్టతను తెలిపేందుకు విద్యార్థుల్లో నూతనత్తేజాన్ని నింపేందుకు కళాశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో, వైస్ ప్రిన్సిపల్ రాజు, లెక్చరర్లు, రవీందర్, శ్రీను, గోపి, గణేష్, అనురాధ, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య డివిజన్ చైర్మన్ భాశెట్టి నాగేశ్వర్ కు ఘనంగా సన్మానం.

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 05



కామారెడ్డి డివిజన్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన భాశెట్టి నాగేశ్వర్ ను శనివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు చందుపట్ల విట్టల్, చంద్ర గౌడ్, రాజేంద్ర ప్రసాద్,అరుణ్ శర్మ, శ్రీనివాస్, మాజీ డైరెక్టర్ ప్రసాద్, చంటి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ లు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# ఎల్లారెడ్డిలో అంగరంగా వైభవంగా దేవి నవరాత్రులు.

## ప్రత్యేక పూజలో పాల్గొన్న డిఎస్పి శ్రీనివాసులు.

ఎల్లారెడ్డి, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్ : దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చింది. ఎల్లారెడ్డి పురపాలక కేంద్రంలో పట్టణ ప్రజలు నవరాత్రులను ఘనంగా జరుపుకుంటున్నారు. శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయంలో చైతన్య యూత్, హిందూ యువ సేన, పెద్ద మజీద్ వద్ద దుర్గా వాహిని సేవా సమితి, స్థానిక వైశ్య భవన్ లోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారు శనివారం అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వేద పండితులచే దంపతులు దుర్గ హోమము నిర్వహించారు. అనంతరం భవాని మాల దారులకి, భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్సై బొజ్జ మహేష్, పాటు ఎన్ యు జె (ఐ) గోజ రాజేంద్ర నాథ్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేరుస్తాం..

బిక్కనూర్, అక్టోబర్ 05, సూర్య మెజార్ న్యూస్





కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలకు తోడు ప్రజలకు ఉపయోగపడే ప్రతి పనిని కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా నెరవేరుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరైన అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, రైతు రుణమాఫీ అమలు చేయడం జరిగిందని, త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల చొప్పున అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూములు ఇప్పుడే కూలిపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు కట్టుకునేందుకు ప్రజలకే డబ్బులు చెల్లిస్తుందని చెప్పారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీలోనే కొనేసాగుతున్నానని, తనకు గతంలో కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీలోకి వస్తే డిప్యూటీ సీఎం పదవి ఇస్తానని చెప్పిన కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వీడలేదన్నారు. కేటీఆర్ చౌకబారు మాటలు మానుకొని బుద్ధి తెచ్చుకోవాలని హెచ్చరించారు. అనంతరం ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో అవినీతి పేరుకుపోయిందని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టాం కట్టారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, పారిశ్రామికవేత్త వేణుగోపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్యామ్ రావు, దోమకొండ మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్,బిబిపెట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుతారి రమేష్, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ చేపూరి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రులు ఎందుకు జరుపుకొంటాం..

మోర్తాడ్, అక్టోబర్ 05,సూర్య మేజర్ న్యూస్



దేవి శరన్నవరాత్రులు ప్రతి సంవత్సరం అట్టహాసంగా ఎందుకు జరుపుకొంటాం..? నవరాత్రులను జరుపుకోవడానికి గల వెనకున్న కారణాల పై యుజుర్వేద పండితులు, జ్యోతిష్య స్వర్ణనంది అవార్డు గ్రహీత వైదిక పురోహితుడు సహసం రంజిత్ కుమార్ శర్మ మండలంలోని పాలెం గ్రామంలో దేవి పూజ కార్యక్రమం లో పాల్గొన్న సందర్భంగా "**సూర్య నేటి దిన పత్రిక** " తో ప్రత్యేకంగా పూర్తి వివరాలతో మాట్లాడారు. 'నవ ' అనే పదానికి కొత్త తొమ్మిది అనే అర్థాలున్నాయన్నారు. శంబుడు, నిశంబుడిని సహకరించేందుకు దుర్గా దేవి తొమ్మిది రోజుల పాటు యుద్ధం చేసి పదో రోజున ఆ రాక్షసుల పై విజయం సాధించారని శర్మ అన్నారు. అందుకోసమే నవరాత్రుల్లో తొమ్మిది రోజులతో పాటు పదవ రోజు విజయదశమి జరుపుకోవడం జరుగుతోందన్నారు. విజయదశమి రోజునే రావణాసురుడిని శ్రీరాముడు వదించాడని పురాణాలు చెపుతున్నాయని తెలిపారు. శంబుడు, నిశాంబుడు అనే రాక్షసులు బ్రాహ్మదేవుని నుంచి తమకు మరణం లేని వరం కావాలని కోరుకోవడం జరుగుతోందని స్పష్టం చేశారు. తమకు సమవైన, ధైర్యవంతురాలైన, శక్తిమంతురాలైన మహిళా చేతిలో తమకు మరణం సంబవించే విదంగా కోరుకొంటారన్నారు. వెంటనే బ్రాహ్మదేవుడు ఆ వరాలను రాక్షసులకు ప్రసాదిస్తాడన్నారు. ఈ వరాల మహిమలను గుర్తించని శంబుడు, నిశాంబులకు గర్వం తలకెక్కి దేవతలను సైతం హింసించడం, ఇబ్బందులకు గురిచేయడం మొదలెడతారన్నారు. అయితే వారి అరాచకాలకు చరమగీతం పాడేందుకు ఆధిపరాశక్తి, కౌశికకాలిక, కాళారాత్రిగ ఉద్భవిస్తుందన్నారు. కాళిక దేవికి సహాయంగా ముగ్గురమ్మల రూపమైన అష్టమాధులు, అష్టరాత్రులుగా ఉద్భవిస్తారన్నారు. బ్రహ్మీణి అనే బ్రాహ్మశక్తి హంస వాహనంలో, కమండలంతో వైష్ణవి అనే విష్ణు శక్తి గరుడ వాహనంలో, శంకు చక్రం తామర పువ్వులు మహేశ్వరి అనే రూపంలో వృషభ వాహనంలో త్రిశులం, వరముద్రతో కౌమారి అనే కార్తికేయ శక్తి వెళయుధంతో మహేంద్ర రూపంలో ఇంద్రుని శక్తితో ఐరావతంలో వజ్రాయుధంతో వరహీగా చాముండేశ్వరిగా , నరసింహునిగా ఆయుధాలతో కమల పీఠంలో నవరాత్రి దేవతలు ఉద్భవిస్తాయన్నారు. ఈ దుర్గా దేవి శంబుడు, నీశంబులకు సహకరించడంతో రాక్షసుల బారినుండి తప్పించుకున్న దేవతలు మహిషశురామర్ధిని అయిన దేవిని స్తూతించడం జరుగుతుందన్నారు. అందుకే దేశ వ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుకోవడానికి కారణమని శర్మ స్పష్టం చేశారు.

